జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

బుధ వారం 30.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-37 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak







ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ - 1064 -104

Anti-Corruption Bureau, Telangana State
అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం
రోడ్ నెంబర్ 12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034
ఫోన్ నెంబర్ : 040-23251555, 9440446126
ఈ-మెయిల్ : dg_acb@telangana.gov.in

## దళితబంధు పథకం తెలంగాణలో సామాజిక ఉద్యమం



- దళితుల అభ్యున్నతి కోసం కెసిఆర్ ప్రణాళిక
- ఆస్పత్రుల శానిటైజేషన్ పనుల్లో రిజర్వేషన్లు
- వెల్లడించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, మార్చి 29 (అక్షర వెలుగు):** సీఎం కేసీఆర్ ప్రారంభించిన దళిత బంధు కేవలం ఓ కార్యక్రమమో, పథకమో కాదని.. అదొక ఉద్యమం అని వైద్య, అరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. దళితులకు డబ్బులు పంచడం మాత్రమే పరిష్కారం కాదని...సామాజిక అస్పృశ్యతను తొలగించాలనేది సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో 16శాతం కాంట్రాక్టు ఏజెన్సీలను ఎస్సీలకు రిజర్వ్ చేసే పక్రియను మంత్రి మంగళవారం కోఠిలోని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో ప్రారంభించామన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, డీపీహెచ్ శ్రీనివాస్ రావు, డీఎంఈ రమేష్ రెడ్డి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ, సీఎం ఓఎస్డీ గంగాధర్ తో కలిసి డ్రా ద్వారా హాస్పిటళ్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..దళిత బంధు లబ్దిదారులు సరైన యూనిట్ ఎంపిక చేసుకునేలా..ఆ యూనిట్‌ను గ్రౌండ్ చేసేలా ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక్కొక్కరు ఒక్కో లబ్దిదారునికి మార్గనిర్దేశర చేస్తున్నారని తెలిపారు. దళితులు కూలి పనులకు మాత్రమే పరిమితం కావొద్దని, ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు కాంట్రాక్టుల్లోనూ రిజర్వేషన్ కల్పించాలని స్వాతంత్ర్యానికి ముందే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తు చేశారు. నాడు అంబేద్కర్ కన్న కలలను నేడు సీఎం కేసీఆర్ నిజం చేశారు. గతంలో నీటిపారుదల శాఖలో జరిగే టెండర్లలో 21శాతం ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తూ జీవో 59 విడుదల చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీర్‌ది అన్నారు. ఇప్పటికే వైన్ షాపుల్లో(మిగతా 2వ పేజీలో)

## రైతులకు విద్యుత్ కోతలు తగవు

- ఎరువుల ధరలు తగ్గించి ఇవ్వండి
- సిఎం కెసిఆర్‌కు కోమటిరెడ్డి లేఖ
- రాహుల్‌ను విమర్శిస్తూ కవిత ట్వీట్‌పై మండిపాటు
- ఢిల్లీలో రైతుల కోసం ధార్నాకు సిద్ధమని వెల్లడి



**న్యూఢిల్లీ, మార్చి 29 (అక్షర వెలుగు):** రైతాంగ సమస్యలను పరిష్కరించి, వారిని ఆదుకోవాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి లేఖ రాశారు. రాష్ట్రంలో రైతులకు కరెంట్ కోతలు విధించటం, ఎరువుల ధరలు పెంచటం లాంటి పలు రైతాంగ సమస్యలను(మిగతా 2వ

## పక్కదారి పడుతున్న దళితబంధు

జాబితాలో ఎమ్మెల్యే రాజయ్య సోదరుడు



**జనగామ, మార్చి 29 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో దళిత బంధు పథకం పక్క దారి పడుతుంది. ఎమ్మెల్యేలే తమ కుటుంబ సభ్యులకు దళిత బంధు స్కీం వర్తింప చేస్తున్నారు. లబ్దదారుల ఎంపిక బాధ్యతను ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకే అప్పగించారు. అయితే ఎమ్మెల్యేలే దళిత బంధు లబ్దిదారులను ఎంపిక చేస్తుండటంతో సొంత కార్యకర్తలకే మేలు జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. (మిగతా 2వ పేజీలో)

## కాంగ్రెస్,టిఆర్ఎస్‌ల ట్వీట్ల వార్

- ధాన్యం సేకరణపై ప్రభుత్వాల తీరుపై మండిపడ్డ రాహుల్
- రైతులను ఆదుకోవాలంటూ ట్వీట్
- రాహుల్ ట్వీట్‌పై విమర్శలు గుప్పించిన కవిత, హరీష్
- టిఆర్ఎస్ ఎంపిలతో కలసి కొట్లాడాలని హితవు
- కవిత ట్వీట్‌పై మండిపడ్డ పిసిసి చీఫ్ రేవంత్
- టిఆర్ఎస్ ఎంపిలు కాలక్షేపం చేస్తున్నారని విమర్శలు




**న్యూఢిల్లీ, మార్చి 29 (అక్షర వెలుగు):** టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, కాంగ్రెస్ నేతల మధ్య ట్విట్టర్ వార్ నడుస్తోంది. తెలంగాణ రైతుల సమస్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌కు ఎమ్మెల్సీ కవిత కౌంటర్ ఇచ్చారు. కవిత ట్వీట్‌కు పిసిసి చీఫ్ రేవంత్ ట్వీట్‌లో విమర్శలు గుప్పించారు. మొత్తంగా ఇప్పుడు రెండు పార్టీల మధ్య ట్వీట్లు ఆసక్తిగామారాయి. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్య వాడీవేడిగా రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావుతో పాటు టీఆర్ఎస్ ఎంపీలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా.. కేంద్రం మాత్రం నిబంధనలకు తగ్గట్లే అన్ని రాష్ట్రాల్లోనూ కొనుగోళ్లు జరుగుతాయని, తెలంగాణ అందుకు మినహాయింపు ఏమాత్రం కాదని స్పష్టం చేసింది. దీంతో ఉగాది తరవాత కేంద్రంపై ప్రత్యక్ష యుద్దానికి టిఆర్ఎస్ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ తరుణంలో.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ అంశంపై స్పందించారు. ధాన్యం కొనుగోలు అంశంపై తెలుగులో మంగళవారం ఓ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. ధాన్యం సేకరణలో భాజపా, తెరాస ప్రభుత్వాల వైఖరి సిగ్గుచేటని రాహుల్ గాంధీ ట్విటర్ ద్వారా వెల్లడించారు. రైతుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణను రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాలు తమ నైతిక బాధ్యతను విస్మరిస్తూ.. వారి శ్రమతో రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. అన్నం పెట్టే రైతన్నను ఇబ్బంది పెట్టడం ఆపి.. వారి వద్ద నుంచి ప్రతి ధాన్యం గింజా కొనాలని డిమాండ్ చేశారు. ధాన్యం పూర్తిగా కొనేవరకు(మిగతా 2వ పేజీలో)

## సింగరేణిలో రెండోరోజూ సమ్మె



నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

**కరీంనగర్, మార్చి 29 (అక్షర వెలుగు):** కంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజు కొనసాగుతోంది. సింగరేణిలో నాలుగు బొగ్గు బ్లాకుల వేలం వేసే పక్రియను నిరసిస్తూ బిఎంఎస్ మినహా నాలుగు జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఇచ్చింది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా సింగరేణిలో కార్మికులు(మిగతా 2వ పేజీలో)

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు మంత్రి శంకుస్థాపన



**హైదరాబాద్, మార్చి 29 (అక్షర వెలుగు):** నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో పలు అభివృద్ధి పనులను మేయర్ బుచ్చిరెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.కోటి ప్రభుత్వ నిధులతో బోడుప్పల్ మల్లాపూర్ ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నగర పరిధిలోని 16డివిజన్ బీఎల్ నగర్ కాలనీలో రూ.50 లక్షల మున్సిపల్ సాదారణ నిధులతో వంద పడకల దవాఖాన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో బస్తీ దవాఖాలతో నిరుపేదలకు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. త్వరలో బోడుప్పల్ నగరప్రజలకు వందపడకల దవాఖాన అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి, స్థానిక కార్పొరేటర్లు, మెడికల్ ఆఫీసర్ డా. సుజాతరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మహాకుంభ సంప్రోక్షణ


- అంతర్జాతీయ స్థాయి నిర్వహణకు నోచుకోని వైనం
- అద్భుత ఆలయాన్ని తీర్చిదిద్దిన కెసిఆర్ ధన్యుడు



**యాదాద్రి, మార్చి 29 (అక్షర వెలుగు):** యాదాద్రిలో ఎప్పుడెప్పుడు లక్ష్మీ నారసింహుడి దర్శనం చేసుకుందామా అని ఎదురు చూస్తున్న అశేష భక్తులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆ మహద్భాగ్యం కలిగించారు...అసలు ఆ ఆలయ దృశ్యాన్ని తిలకిస్తుంటే రెండు కళ్లు సరిపోలేదంటే అతిశయోక్తి కాదు... ఎక్కడి నిన్నటి యాదాద్రి... ఎంత వైభవం ఇవాల్టి ఈ నవ్యాద్రి. ఎప్పుడో ఏళ్ల క్రితం, తాతగారి కాలంలో, పురాతన ఆలయంలో, స్తంభాల చుట్టూ ఆనందంగా ఇరుకిరుకు క్యూలైన్లగుండా ఎగురుతూ, దూకుతూ, తుళ్లిన రోజులు ఇప్పటికీ గుర్తున్నాయి... ఆరేళ్ళ సుదీర్ఘ నిరీక్షణ తర్వాత యాదాద్రిలో అద్భుతమైన ఘట్టం సోమవారం రోజు ఆవిష్కృతమయ్యింది. అయితే అంతర్ఆజతీయంగగా ప్రాశస్త్యంగా సాగాల్సిన సంరంభం జరిగిన తీరు చూస్తే ఒకింత బాధ కలగక మానదు. అంతర్ఆజతీయఖ్యాతి దక్కేలా నిర్మించిన దేవాలయాన్ని ..అంత బ్రహ్మాండంగా మహాకుంభ సంప్రోక్షణ జరగలేదన్న బాధ చూసిన వారికి కలుగుతుంది. ఇదేదో టిఆర్ఎస్ కార్యక్రమంగా సాగింది. దేశవ్యాప్తంగా ,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులను పిలపించి అట్టహాసంగా జరపాల్సిన వేడుక..కెసిఆర్ స్థాయికి జరగలేదన్న బాధా ఉంది. ఎలాగైతేనేమీ స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మి నరసింహుడు భక్తులకు దర్శనం ఇచ్చాడు. తెలంగాణ సీఎం కేసీఆర్ నవ వైకుంఠాన్ని చూపించేలా యాదాద్రి ఆలయాన్ని అత్యంత అద్భుతమైన పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారు. అణువణువునా ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా, ఆహ్లాదాన్ని పంచేలా యాదాద్రి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. యాదాద్రిలోకి ప్రవేశించగానే ఓం నమో నారసింహాయ అంటూ భక్తులందరిలో భక్తిభావం పెంపొందేలా అద్భుత కళాఖండంగా,(మిగతా 2వ పేజీలో)


## ఘనంగా టిడిపి 40 వసంతాల ఆవిర్భావ వేడుకలు

- కార్యకర్తలకు దిశానిర్దేశంచేసిన చంద్రబాబు
- టిడిపి ఏర్పాటుతోనే ప్రజల జీవితాల్లో మార్పులు
- టిడిపి అధినేత చందద్రబాబునాయుడు సందేశం



**హైదరాబాద్, మార్చి 29 (అక్షర వెలుగు):** తెలుగుదేశం పార్టీ స్థాపించి 40 వసంతాలు పూర్తిచేసుకుని 41వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఆగని పెట్రో ధరల దాడి లీటర్‌పై 90పైసలు పెంపు




**న్యూఢిల్లీ, మార్చి 29 (అక్షర వెలుగు):** దేశ వ్యాప్తంగా పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి. గడిచిన 8 రోజుల్లో ఏడు సార్లు చమురు ధరలు పెరిగాయి. తాజాగా మంగలవారం మరోమారు ధరలను పెంచేశారు. లీటర్ పెట్రోల్‌పై 90 పైసలు, డీజిల్‌పై 76 పైసలు పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. తాజా పెంపుతో హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 113.61 కాగా, డీజిల్ ధర రూ. 99.83గా ఉంది. విజయవాడలో పెట్రోల్ రూ. 115.37, డీజిల్ రూ. 101.23గా ఉంది. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 100.21, డీజిల్ ధర రూ. 91.47, ముంబైలో పెట్రోల్ రూ. 115.04, డీజిల్ రూ. 99.25, చెన్నైలో లీటర్ పెట్రోల్ ధర రూ. 105.94, డీజిల్ ధర రూ. 96, కోల్‌కతాలో లీటర్ పెట్రోల్ రూ. 109.68, డీజిల్ ధర రూ. 94.62గా ఉంది.


## తెలుగు రాష్ట్రాల్లో దడపుట్టిస్తున్న ఎండలు

- రోజురోజుకీ తీవ్రమవుతున్న వడ గాల్పులు
- రానున్న ఐదు రోజుల్లో మరింత తీవ్రంగా ఎండలు
- ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43 డిగ్రీలు
- విజయవాడలో ఎండల తీవ్రతకు జనం బెంబేలు




**హైదరాబాద్, మార్చి 29 (అక్షర వెలుగు):** తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకీ వడ గాల్పులు తీవ్రమవుతున్నాయి. మార్చి నెల కూడా ముగియక ముందే ఎండలు దంచి కొడుతున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలో మరింత తీవ్రత తప్పదని హెచ్చరికలు వస్తున్నాయి. భగభగ మండే ఎండలకు ఏమైపోతామో నన్న టెన్షన్ తెలుగు రాష్ట్రాల్లో ఉంది. హీట్‌వేవ్ అంతకంతకూ పెరుగుతోంది. మార్చి నెల చివరివారంలో పగటి ఉష్ణోగ్రతలలో మార్పు కనిపిస్తోంది. ఈ సమ్మర్‌లో మాడు పగలడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు కాస్త శాంతంగా కనిపించిన సూర్యుడు.. మళ్లీ తన ప్రతాపం చూపిస్తున్నాడు. తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత బాగా పెరిగింది. ఎండలు రోజు రోజుకూ ముదురుతున్నాయి. రాగల 5 రోజుల్లో ఎండల తీవ్రత అక్కడక్కడ 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని తెలంగాణ వాతావరణ శాఖ ప్రకటించింది. రాగల మూడు రోజులు తెలంగాణ(మిగతా 2వ పేజీలో)

## మెడికల్ పిజి కన్వీనర్ కోటా సీట్ల భర్తీ




**వరంగల్, మార్చి 29 (అక్షర వెలుగు):** పీజీ మెడికల్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అదనపు మాప్ అప్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇప్పటికే మూడు విడతల కౌన్సిలింగ్ పూర్తి అయింది. కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలకు అదే విధంగా నిమ్స్ మెడికల్ కళాశాలలోని ఖాళీగా ఉన్న కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. తుది మెరిట్ జాబితాలోని అర్హులైన అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. ఈ నెల 29వ తేదీ సాయింత్రం 5 గంటల నుంచి 30వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రాధాన్యతా క్రమంలో కళాశాలల వారీగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని సూచించారు. గత విడత కౌన్సిలింగ్‌లో సీట్ అలాట్ అయి జాయిన్ కాకపోయినా, చేరి డిస్ కంటిన్యూ చేసినా.. అదే విధంగా ఆల్ ఇండియా కోటాలో ఇప్పటికే చేరిన అభ్యర్థులు ఈ కౌన్సిలింగ్ కు అనర్హులు. పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ లో చూడాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

# పేదలపై మోయలేని ధరల భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

**న్యూడెమోక్రసీ మణుగూరు సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోరా రవి**



**భద్రాద్రి కొత్తగూడెం,** కేంద్ర ప్రభుత్వం మరోసారి పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదలపై మోయలేని అధిక ధరల భారం మోపిందని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మణుగూరు సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోరా రవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర పిలుపులో భాగంగా, న్యూడెమోక్రసీ మణుగూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అశ్వాపురం మండలం మొండికుంటలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ, బొలెరో ట్రాలీ వాహనానికి తాడు కట్టి లాగుతూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మోరా రవి మాట్లాడుతూ గత రెండేళ్లుగా కరోనా మహమ్మారితో ప్రజలు సతమతమై ఉపాధి కోల్పోయి, అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. మరొకపక్క ఈ సంవత్సరం పంటలకు అనేక రకాల చీడ, పీడలు సోకి దిగుబడి తగ్గిపోయి చేతికి వచ్చిన పంటకు గిట్టుబాటు రేటు లేక , తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి, దిక్కు తోచక, మాకు దిక్కెవరని ఎదురుచూస్తున్న, సన్న చిన్నకారు రైతాంగం, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు ఆందోళన చెంది ఆవేదన చెందుతున్నారని, ఈ సమయంలో ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు, సమస్యలను పరిష్కరించకపోగా, .దఫదఫాలుగా వంటగ్యాస్ డీజిల్, పెట్రోల్ నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ వస్తున్న ప్రభుత్వాలు, మరొకసారి ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని పెట్టి కేంద్ర ప్రభుత్వం తమ కార్పొరేట్ అనుకూల, ప్రజావ్యతిరేక విధానాల నిజ స్వరూపాన్ని ప్రజల ముందు నిరూపించుకుందని ఎద్దేవా చేశారు. అధికారం మీద, ఎన్నికల్లో గెలుపు పైన ఉన్న ప్రేమ, ప్రజల పైన, ప్రజా సమస్యలు పరిష్కరించటంలో లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను విడనాడి, పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలి సంఘం మండల కార్యదర్శి బండ్ల వెంకటేశ్వర్లు, నూప మంగయ్య, రాజు, జోగయ్య, రమేష్, బుజ్జయ్య, మహేష్ తరులు పాల్గొన్నారు.

**రేపు, ఎల్లుండి జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి**

జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా రేపు ఎల్లుండి జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని మోరా రవి పిలుపునిచ్చారు కార్మికవర్గం నిర్వహిస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సబ్ డివిజన్ పరిధిలోని అఖిల భారత రైతు కూలీ సంఘం, పీ వై ఎల్, పీవోడబ్ల్యూ, ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సామాజిక ప్రయోజనాల విస్తృతిలో జర్నలిస్టులే కీలకపాత్ర



**కరీంనగర్, మార్చి 29 (అక్షర వెలుగు):** వివిధ రకాల సామాజిక ప్రయోజనాల విస్తృతిలోను, చైతన్యంలో జర్నలిస్టులు కీలకంగా వ్యవహరిస్తున్నారని, జర్నలిస్టులు ప్రధాన భూమిక నిర్వహిస్తున్నారని ఈనాడు డిప్యూటీ న్యూస్ ఎడిటర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జర్నలిజం కోర్స్ విద్యార్థులకు సామాజిక మాధ్యమాలు తెలుగు సాహిత్యం అనే అంశంపై నిర్వహించిన కార్యశాల వర్క్ షాప్ లో రావికంటి శ్రీనివాస్ ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సందేశం అందించారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత కారణంగా జర్నలిజం రంగంలో పుష్కలమైన అవకాశాలు పెరిగాయని, విద్యార్థులు తదనుగుణంగా సిద్ధపడాలని సూచించారు. ఆవేదన, ఆలోచన, కార్యాచరణ సమ్మిలితమై సామాజిక బాధ్యతతో వార్త రచనలు, వార్తా కథనాలు రాయాలని, తద్వారా సమాజంలో మంచి వైపు కదిలించే శక్తిని పెంపొందించాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రధానాచార్యులు కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో రాణించాలంటే సాహిత్య సంస్కారం ఉండాలని, తదనుగుణమైన భాషాజ్ఞానం విద్యార్థులు పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కే. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సాహిత్యం మానసిక వికాసాన్ని పెంపొందిస్తే, జర్నలిజం చైతన్యాన్ని కలిగిస్తుందనీ, జర్నలిజం చైతన్యాన్ని కలిగిస్తుందని జర్నలిజానికి సాహిత్యం ముఖ్య వాహిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ కె మల్లా రెడ్డి జర్నలిజం కోర్సు వివరాలు, పాఠ్యాంశాల రూపకల్పన మొదలైన వాటిపై నివేదిక సమర్పించారు. కార్యక్రమానంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ విశ్వప్రసాద్, డాక్టర్ శారద, డాక్టర్ అశోక్,శంకర్ డా. చైతన్య, అనిల్, నిరోష స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సహకార శాఖ నాన్- గెజిటెడ్ ఉద్యోగుల సహకార శాఖ అధికారుల సంఘము సభ్యత్వ కార్యక్రమం



**కరీంనగర్, మార్చి 29 (అక్షర వెలుగు):** కరీంనగర్ జిల్లా యుక్క (25) ఉద్యోగుల సభ్యత్వమును మారం జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు, దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి, ఎం. కిరణ్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో టిఎన్జిఒ సభ్యత్వం తీసుకోవటం జరిగినది. ఈ సమావేశంలో టిఎన్జిఒ నాయకులు హార్భందార్ సింగ్ ,మారుపాక రాజేష్ భరథరాజ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇ.శారద, సునీత, టిఎన్జిఒ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ యూనియన్ అనేది ఒక సంఘం అనేది ఉద్యోగులకు ఎల్లవేళలా వాళ్ల సమస్యలను పరిష్కరించడానికి ముందంజలో ఉండి వాళ్ల పరిష్కారములు ఎల్లవేళల పరిష్కరించుకుంటూ అందరూ కలిసి మెలిసి ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పథకాలను వచ్చే పనులను పేద ప్రజలకు అందేటట్లు చూడాలని ఉద్యోగులు అందరూ కలిసిమెలిసి పనిచేయాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు మరం జగదీశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ సంఘ సభ్యులందరికీ జిల్లా అధ్యక్షుని ద్వారా సభ్యత్వము ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్. తిరుమల్ రావు, రామ్ చంద్రు, ప్రీతి పాల్ సింగ్, ఏన్. మనోజ్, ఎన్. రాజమౌళి, అనీల్ కుమార్, రామ్ ప్రసాద్, డి.వనజ, పి. ప్రసన్న, మహమ్మద్ అలీం, వి.నిర్మలా, జీ.కావ్య, రాఫికానస్రీన్, సుధారాణి, ఏ.లతా, సైదాబేగం, తహసీన్ సుల్తానా, ఆమెనా కౌసర్, సయ్యద్ సాజిత్ పాటు ఉద్యోగి ఉద్యోగినులుతో సహాపలువురు సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యం చేయకండి అవకాశం మళ్ళీ రాదు

**చలాన్‌ల చెల్లింపుకు రెండు రోజులే: రోహిణి ప్రియదర్శిని**



**మెదక్, మార్చి 29(అక్షర వెలుగు):** మంగళ వారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా యెస్.పి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.యెస్ మాట్లాడుతూ... ఈ నెల 31 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ- చలాన్లపై ఇచ్చిన వెసులుబాటును వాహనదారులు ఇప్పటి వరకు అనగా 01.3.2022 నుండి 29.3.2022 వరకు -1,14,789 చాలన్లకు గాను 1,90,74,129/- రూపాయలు కట్టుకున్నారని అన్నారు. అలాగే జిల్లా ప్రజలు మీ యొక్క ద్విచక్ర వాహనాలు, త్రీ చక్ర వాహనాలు, మరియు లారీలు, నాలుగు చక్రాల, వివిధ రకాల వాహనాలపై గల పెండింగ్ చలాన్లను 31 మార్చి 2022 వరకు మన తెలంగాణ రాష్ట్ర పోలీసు వారు పెండింగ్ లో గల ఈ-చలాన్లపై ఇచ్చిన వెసులుబాటు (డిస్కౌంట్) ను వాహనదారులు వినియోగించుకోవాలిని అన్నారు. ఎవరికి ఎంత రాయితీ. ఎంత చెల్లించాలి: ఎలా చెల్లించాలి. టూ వీలర్ మరియు త్రీ వీలర్ లకు మీరు 75 శాతం రాయితీ పోగా 25 శాతం మాత్రమే చెల్లించాలి. ఆర్టీసీ బస్సులకు 70 శాతం రాయితీ పోగా 30 శాతం మాత్రమే చెల్లించాలి. ఫోర్ వీలర్ వాహనాలు మరియు హెవీ వెహికల్స్ 50 శాతం రాయితీ పోగా 50 శాతం మాత్రమే చెల్లించాలి. ఎక్కడ చెల్లించాలి. ఎలా చెల్లించాలి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని "మీసేవా"కేంద్రాలు ,మరియు "ఆన్లైన్ "సేవా కేంద్రాలలో, పెండింగ్ చలాన్ ను చెల్లించవచ్చు. చెల్లించిన రసీదును విదీగా పొందాలి. తెలంగాణ రాష్ట్ర పోలీసు యొక్క ఈ- చలాన్‌వెబ్ అడ్రస్‌హెచ్‌టిటిపి:// ఈసిహెచ్ఎఎల్ఎల్ఏఎన్.టిఎస్‌పిఓఎల్ఐసిఈ.జిఓవి.ఐఎన్ వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో వాహనం నెంబర్ ఎంటర్ చేయగానే పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు ప్రత్యక్షమవుతాయి. పెండింగ్ చలాన్ల సంఖ్య మొత్తం జరిమానా తోపాటు తాజా రాయితీ తర్వాత ఎంత చెల్లించాలనే వివరాలు చూపిస్తాయి. పేమెంట్ పై క్లిక్ చేయగానే గేట్వేలు అనగా.. ఎస్బిఐ ఆన్లైన్, టీ వ్యాలెట్ , ,పేటీఎం మరియు ఇతర బ్యాంకులు, ,తదితర డిజిటల్ వ్యాలెట్ లతో పాటు ఇంటర్నెట్ బ్యాంకుల ద్వారా పెండింగ్ ఈ- చలాన్లు కట్టుకోవచ్చు. చెల్లించిన చలాన్ల వివరాలను సేవ్ చేసుకో గలరు. ఈ అవకాశం ఈ నెల 31 వరకు మాత్రమే ఉంటుంది ఆలస్యం చేయొద్దని అవకాశం మళ్ళీ రాదని, ఆ తర్వాత మళ్ళీ పాత చాలన్ ల పద్దతే కొనసాగుతుందని కాబట్టి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# టీడీపీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అశ్వాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎంపీటీసీ తుళ్ళూరి గంగా భవాని**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి29 (అక్షర వెలుగు):** అశ్వాపురం మండల కేంద్రంలో మంగళవారం నాడు టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తుళ్ళూరి ప్రకాశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం నినాదంతో టీడీపీ పుట్టిందని సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్ అని అన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పరిపాలనలో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. ప్రస్తుతం దేశంలో అమలులో ఉన్న ఆహార భద్రత పథకాన్ని ఎన్టీఆర్ కిలో రెండు రూపాయలు బియ్యం పథకం ఎప్పుడో అమల్లో పెట్టారని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలు ఆలోచనలకు అనుగుణంగా పార్టీని బలోపేతం కానుందని పార్టీ స్థాపించిన ముహూర్త బలం గొప్పదని టీడీపీ 40 ఏళ్ల వ్యవస్థాపక దినోత్సవం రాజకీయాలలో ఎన్ని ఆటుపోట్లు వచ్చినా పార్టీ తట్టుకుని నిలబడుతుందని ఎంత మంది పార్టీని ఇబ్బందుల్లో పెట్టాలని చూసినా రెట్టించిన ఉత్సాహంతో ముందుకు తీసుకు వెళతాము అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందుల వీరయ్య సాయిని .సంపత్, రమేష్ నాగేశ్వరరావు, సాయినాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ కోసమే సార్వత్రిక సమ్మె

**సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాజయ్య**



సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి. కె రాజయ్య

**సంగారెడ్డి, ఆందోల్ (అక్షర వెలుగు):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో సార్వత్రిక సమ్మె రెండో రోజు భాగంగా భారీ ర్యాలీ వంటావార్పు దేశాన్ని అమ్ముతున్న నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రెండు రోజులు జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా రెండోరోజు బస్టాండ్ వద్ద సమ్మె నిర్వహించి సమావేశం అనంతరం వంటా-వార్పు నిర్వహించడం జరిగింది. ఈ సమ్మె సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడం కోసం కార్మికులు ప్రజలు ఐక్యం కావాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం దేశ భక్తి ముసుగులో దేశ సంపదను కొల్లగొడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేటు అయినా అంబానీ ఆ దాని లకు కట్టబెడుతూ మరోవైపు వ్యతిరేకత వస్తుందని మానిటైజేషన్ పేరుతో ప్రభుత్వ ఆస్తులను లీజ్ కి ఇవ్వడం సిగ్గుచేటన్నారు అలాగే దేశంలో కార్మికుల హక్కులను కాలరాయడం కోసం నాలుగు లేబర్ కోడు లను తీసుకొచ్చి కార్మిక సంపాదన కొల్లగొట్టి యజమాన్యం చెప్పడమే తప్ప మరొకటి కాదు అలాగే దేశంలో నిత్యవసర సరుకులు మరియు డీజిల్ పెట్రోల్ గ్యాస్ రోజు రోజుకి పెంచుతూ ప్రజలపై భారాలు వేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గించాలని డీజిల్ పెట్రోల్ జీఎస్టి లోకి కలపాలని కార్మికుల నాలుగు లేబర్ కోడు లను రద్దుచేయాలని అన్నారు ఇప్పటికైనా ప్రజానీకం మరి నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న అన్యాయం నుంచి దేశాన్ని రక్షించుకునేందుకు ఉద్యమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు ఆందోల్ మండల కార్యదర్శి డి విద్యాసాగర్ రాములు గుంతలు మండల నాయకులు అంగన్వాడి నాయకులు అరుణ ఇందిరా మంగమ్మ ఆశా వర్కర్ల నాయకులు శిరీష సంతోష విమల విఓఏలు నాయకులు మల్లయ్య అశోక్ భాగయ్య మిషన్ భగీరథ నాయకులు రాములు సుధాకర్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షఫీ డిమాండ్**



**పరిగి, మార్చి 29 (అక్షర వెలుగు):** పరిధిలోని పుదూరు మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామంలో విద్యార్థినిపై జరిగిన అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ షఫీ అన్నారు. నిందితులు ఎవరైనా సరే అన్ని విధాలుగా పూర్తీ స్థాయి విచారణ జరిపి నిందితుల పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని. ప్రభుత్వం తరపు నుంచి అమ్మాయికి న్యాయం జరిగేటట్లు చూడాలని డిమాండ్ చేశారు.

# పురాతన బురుజు గడ్డ తొలగింపు



**దోమ, మార్చి 29 (అక్షర వెలుగు):** మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో అతి పురాతన బురుజు గడ్డను గ్రామస్థుల తొల గించారు బొంపల్లి తండా వెళ్ళే దారికి ఇబ్బ ందికారంగా ఉండడం తోదానిని తొలగించడం జరిగింది అని బొంపల్లి సర్పంచ్ కోళ్ళ సురేష్ మరియు గ్రామస్థులు బాబు,రమేష్,యాదయ్య, రాము, బాబయ్య తదితరులు తెలిపారు.

# రక్త దానం...మహాదానం పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


**మెదక్ జిల్లా డీఎస్పీ సైదులు**



**మెదక్, అందోల్ మార్చి 29 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం రెగోడ్ మండలంలో రక్తదానం మహదానం అని మెదక్ డిస్పీ సైదులు అన్నారు. మండల కేంద్రమైన రేగోడ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైద్రాబాద్ వారి సౌజన్యం తో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ సైదులు మాట్లాడుతూ మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాలతో రేగోడ్ ఎస్సై సత్యనారాయణ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.ఈ శిబిరానికి సర్పంచులు, ఎంపీటీసీలు,యువకులు, రేగోడ్ ప్రెస్ మిత్రులు పోలీసు సిబ్బంది సహకరించి 50 మంది వరకు రక్త దానం చెయ్యడం చాలా సంతోషకరమైన విషయమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు డిఎస్పి సైదులు చెప్పారు.సీఐ జార్జ్ మాట్లాడుతూ రక్త దానం అనేది దాదాపు ప్రాణ దానం లాంటిదని రోగ నివారణ గమ్యంగా పెట్టుకుని ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్త దానం అంటారని చెప్పారు.రక్తదానం చేయడం వల్ల మనిషి ఆరోగ్యకరంగా ఉంటారని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు .అల్లాదుర్గం, పెద్దశంకరంపేట,టేక్మాల్ పోలీస్ స్టేషన్లలో త్వరలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా మిన్న రక్తదానం. ఎందుకంటే ప్రాణాపాయస్థితిలో వున్న వ్యక్తికి రక్తం ఇచ్చి ప్రాణం కాపాడడమంటే అంతకన్నా పరోపకారం ఏముంటుందన్నారు. అన్నదానం, విద్యాదానం ఏ దానం చేయాలన్నా ప్రాణమున్న మనిషికే చేస్తాం. అలాంటి ప్రాణాలనే నిలబెట్టే మహత్తర దానం రక్తదానం. రక్తదానం సేవ మాత్రమే కాదు, ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలి. సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే అవుతుందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని డాక్టర్ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.మనం ఒకసారి రక్తం ఇస్తే అది ముగ్గురికి ఉపయోగపడుతుందని ముగ్గురికి ఎలా ఉపయోగపడుతుంది అని సందేహం వస్తే మనం దానం చేసిన రక్తన్ని మూడు రూపాల్లో విభజిస్తారు.రెడ్ సెల్స్, ప్లాస్మా, మరియు ప్లెట్లెట్స్ ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారన్నారు.మీ వద్ద నుండి సేకరించిన రక్తాన్ని ఒక్క చుక్క కూడా వేస్ట్ కాకుండా రక్తం అవసరం ఉన్నవారికి పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్సై బాల్ రాజ్,ఎంపీపీ సరోజన సాయిలు,సర్పంచ్ నరసింహులు, ఎంపీటీసీలు నరసింహులు, శ్రీకాంత్ నాయక్,నాగిరెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ సిబ్బంది నవీన్, సుమన్, కిరణ్, తిరుమల్, యశ్వంత్,శేఖర్, పరశురామ్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ లో 12వ ర్యాంకు సాధించి మణుగూరు మనోజ్ రెడ్డి

**ఏరియా జిఎమ్ జక్కం రమేష్‌తో పాటు పలువురి ప్రశంసలు**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి29 (అక్షర వెలుగు):** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా వర్క్ షాప్ లో డిప్యూటీ జనరల్ మేనేజర్ ఈ ఎం గా పనిచేస్తున్న ఎం. నర్సిరెడ్డి, వెంకటలక్ష్మీ దంపతులు కుమారుడు మనోజ్ రెడ్డి ఆల్ ఇండియా ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ లో 12వ ర్యాంకు సాధించి మణుగూరు ఖ్యాతిని ఇనుమడింపజేసి పలువురి ప్రశంసలు అందుకున్నాడు వివరాల్లోకి వెళితే సింగరేణి కుటుంబానికి చెందిన మనోజ్ రెడ్డి ఏడవ తరగతి వరకు స్థానిక సత్య భాస్కర స్కూల్ నందు 8 నుంచి ఇంటర్ మీడియట్ వరకు గుడివాడ గౌతమ్ స్కూల్ లో బీటెక్ ఎన్ఐటి కాలికట్ కేరళ రాష్ట్రం లో విద్యనభ్యసించాడు ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ లక్ష్యంగా తన చదువును కొనసాగించాడు అమ్మానాన్నల తోడ్పాటు గురువుల ప్రోత్సాహం తో మూడవ ప్రయత్నంలో ఆయన విజయం సాధించడం పట్ల మనోజ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు కృషివుంటే మనుషులు రుషులవుతారు అనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని మూడవ ప్రయత్నంతో ముందుకెళ్లానని ఆ భగవంతుని అనుగ్రహం కూడా తోడైదంటాడు ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి తల్లిదండ్రులు నర్సి రెడ్డి వెంకటలక్ష్మి దంపతులు సంతోషం వ్యక్తం చేశారు ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ లో తమ కుమారుడు ప్రతిభ కనబరచాడని తొలి నుండి ఇంజనీరింగ్ విద్యపై తమ కుమారునికున్న మక్కువ ను గుర్తించి తాము కూడా ఎంతగానో ప్రోత్సహించామని ఎన్నో ఏండ్ల కుమారుని శ్రమ ఫలించిందని ఆసంతోషాన్ని తాము ఆస్వాదిస్తున్నామన్నారు కన్న కొడుకు విద్యలో విజేతగా విజయం సాధిస్తే ఆ కన్నవారి సంతోషానికి హద్దులు ఉండవన్నారు మనోజ్ ఇంతకుముందు హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ ఇంజనీరుగా బెంగళూరులో పనిచేసి ప్రస్తుతం హైదరాబాద్ తెలంగాణ విద్యుత్ సంస్థ విద్యుత్ సౌధ లో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడని ఒకవైపు ఉద్యోగిగా సంస్థ పట్ల అంకితభావంతో పని చేస్తూనే తన జీవిత లక్ష్యం ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ చదువు పట్ల శ్రద్ధ చూపిస్తూనే లక్ష్యాన్ని చేరుకున్నాడని వారన్నారు ఏరియా జిఎం జక్కం రమేష్ మాట్లాడుతూ సింగరేణియుల పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించారంటే సింగరేణి సంస్థకు కూడా ఎంతో గర్వకారణం అన్నారు ఉద్యోగుల పిల్లలను విద్య, క్రీడలు ,కళలలో రాణించేలా సింగరేణి యాజమాన్యం ఖర్చుకు వెనకాడకుండా ఎంతగానో ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు. మనోజ్ రెడ్డి ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ లో 12 వ ర్యాంక్ సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మనోజ్ రెడ్డి కి ఆయన తల్లిదండ్రులు నర్సి రెడ్డి వెంకటలక్ష్మి లకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు సాధించిన దానితో సంతృప్తి చెందక మనోజ్ రెడ్డి ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని మణుగూరు కు ఇంకా ఎంతో పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ**




**కరీంనగర్, మార్చి 29 (అక్షర వెలుగు):** వివిధ వర్గాలకు చెందిన ప్రజల రక్షణ, భద్రతా చర్యలను పటిష్టంగా కొనసాగిస్తూనే, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కారానికి పోలీస్ అధికారులు ప్రాధాన్యతనివ్వాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ అన్నారు. వివిధ రకాల నేరాలలో తలదూర్చే అవకాశం ఉన్న అనుమానితులను బైండోవర్ చేయించాలని ఆదేశించారు. కమిషనరేట్ లోని పోలీస్ అధికారులతో కమిషనర్ వి సత్యనారాయణ మంగళవారం నాడు వివిధ విభాగాల పనితీరు, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తూ 2015 సంవత్సరం వరకు పెండింగ్లో ఉన్న ప్రతి కేసును సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లకు తరచూ కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిలో సత్ప్రవర్తన తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.వివిధ విభాగాల పనితీరు,కేసుల పరిష్కారంలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకింగ్లో తగ్గకుండా సమర్థవంతంగా సేవలందిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నేరాల చేదన, నియంత్రణకు దోహదపడే సిసి కెమెరాల ఏర్పాటు అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ వేలాది సంఖ్యలో కెమెరాలను ఏర్పాటు చేయించాలని తెలిపారు. పెద్దపెద్ద నేరాలు జరగకుండా చిన్నచిన్న నేరాలను ఆదిలోనే నియంత్రించేందుకు ఈ- పెట్టి కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు వివిధ విభాగాలకు చెందిన పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం దాడులు కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి లు ఎస్ శ్రీనివాస్ (ఎల్ అండ్ ఓ), జి చంద్రమోహన్ (పరిపాలన) ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్లు రాజేష్, సుధాకర్, కిరణ్ కుమార్, మురళి లతో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

## ఘనంగా టిడిపి 40వ ఆవిర్భావ దినోత్సవం

ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కార్యదర్శి చంద్రయ్య



**వికారాబాద్, మార్చి 29 (అక్షర వెలుగు):** తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరిగి లో టిటిడిపి స్టేట్ వర్కింగ్ సెక్రటరీ పి చంద్రయ్య నివాసంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.చంద్రయ్య మాట్లాడుతూ ... కార్మికుడి చెమట నుండి కర్షకుల రక్తం నుండి ,పీడిత ప్రజల బాధ నుంచి పుట్టింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం,తెలుగునాట సామాన్యుని కష్టాలు తీర్చడమే కాకుండా తెలుగు వాడు తలచుకుంటే దేశ రాజకీయాలను తన చుట్టూ తిప్పుకోగలడని నిరూపించిన తెలుగు వెలుగు అన్న తారక రామారావు అని, ఎన్టీఆర్ సృష్టించిన మహోజ్వల చరిత్ర మరువరానిదని రామజోగి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు చిత్తూరి నర్సింహ రెడ్డి, లాజరస్, రాజు, దేశమని రాములు, మానయ్యా, సిద్దు తదితరులు పాల్గొన్నారు. ఫోటో ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న టిటిడిపి నాయకులు.

## యాసంగి వరి ధాన్యం మొత్తం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి




**వికారాబాద్, మార్చి 29 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో కరణం అరవిందరావు అధ్యక్షులు మండల ప్రజాపరిషత్ పరిగి మండల ప్రాదేశిక నియో జకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించి యాసంగి వరి ధాన్యం మొత్తం కేంద్ర ప్రభు త్వం కొనుగోలు చేయాలని ఏక గ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ మిషన్ కాకతీయతో చెరువులను అభివృద్ధి చేసి సాగునీరు పెంచి తెలంగాణ ప్రాంతమంతా సస్యశ్యామలం చేశ్హారాని, రైతుబంధు పథకముతో రైతులందరూ ఆత్మగౌరవంతో బతికే విధంగా చేశారన్నారు. వరిధాన్యం కొనుగోలు చేయకపోతే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, కెసిఆర్ నాయకత్వంలో తీవ్రమైన పోరాటం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి పండించిన వరి ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి సత్యనారాయణ ఉపాధ్యక్షులు, వెంకట్ రామ్ రెడ్డి ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు, రవి ఎంపీటీసీ, మహమ్మద్ తాజుద్దీన్ కోఆప్షన్ సభ్యులు, రాజేందర్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పిఎ సి ఎస్ డైరెక్టర్ మొదలగు వారు పాల్గొన్నారు. తదుపరి మెమోరాండం శేషగిరి శర్మ ఎంపీడీవో కు అందజేశారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా సిఐటియు ఉద్యోగులు ర్యాలీ

మండల డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29 (అక్షర వెలుగు):** మంగళ వారం గుండాల మండల కేంద్రం లో కేంద్ర రాష్ట్ర కార్మిక ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు సి ఐ టి యు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి, గత రెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వ విధానాల పై సంపద సృష్టి కర్తలైన కార్మికులు కర్షకులు సమైక్యంగా పోరాడుతున్నారు, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని విధ్వంసం చేసే చర్యలు నిలుపుదల చేయాలి కార్మిక సంఘాలు ముక్త కంఠం తో నినదిస్తున్నాయి, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత హక్కులకే కాకుండా దేశ ఆర్థిక స్వావలంభనకే ముప్పు తెస్తున్నాయి అందుకే మార్చి 28 29 సమ్మె ద్వారా బిజెపి ప్రభుత్వ దేశ విధ్వంసకర విధానాలను తిప్పికొట్టాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి, సాధించుకున్న కార్మిక చట్టాలు హక్కులను మరిన్ని ఉధృత పోరాటాల ద్వారా రక్షించుకోవాలి, చలి, ఎండ, వానలను లెక్క చేయకుండా రాజధాని ఢిల్లీ సరిహద్దులను దిగ్భందనం చేసి 750 మందికి పైగా ప్రాణత్యాగం చేసి కేంద్రం మెడలు వంచి 3 నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయించుకున్న రైతాంగ పోరాట ప్రేరణను కార్మికవర్గం స్వంతం చేసుకోవాలి, అదే స్ఫూర్తిని రగిలిస్తూ లేబర్ కోడ్ ల రద్దు కొరకై సమ్మె రణం లోకి కార్మికులంతా దిగాలని కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మ్రోగించాయి, అందులో భాగంగా ఉద్యోగులకు కనీస వేతనం 26,000 చెల్లించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, పెన్షన్లు మరియు పియఫ్ సౌకర్యం కలిపించాలి, రేటేడ్మెంట్ బెనింపిట్స్ ఇవ్వాలని, సిఐటియు తరుపున డిమాండ్ చేస్తూ ఈరోజు గుండాల మండలంలో ర్యాలీ తీసి మండల డిప్యూటీ తాసిల్దార్ రజిని కి మెమోరాండం ఇవ్వడం జరిగింది, డి టీ రజిని వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌కి అందచేస్తానని తెలిపారు,ఇందులో భగంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, సిఐటియు మండల కన్వీనర్ వజ్జ సుశీల, మండల అధ్యక్షురాలు యం సారమ్మ, బి కౌసల్య, యం ధనమ్మ, ఇ కౌసల్య, పి సరోజ, ఇ రమాదేవి, కె జయమ్మ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు




**నాగార్జునసాగర్, మార్చ్ 29(అక్షర వెలుగు):** నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని 6వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో టీబీ వ్యాధిపై ఆవార్డు కౌన్సిలర్ ఆదాసు నాగ రాణి విక్రమ్ మరియు డాక్టర్ బిల్లా విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రజలకు టి.బి వ్యాధిపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ టి. బి. నివారణలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం పేద వారికి వైద్యం కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. టీబీ ద్వారా బాధపడుతున్నవారు అధైర్య పడవద్దని తెలిపారు.అనంతరం స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దానమ్మ, ఆయమ్మ ప్రియాంక,ఎస్.సి సెల్ రాష్ట్ర నాయకులు ఆదాసు విక్రమ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**భద్రాద్రికొత్తగూడెం, మర్చి 29 (అక్షర వెలుగు):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పినపాక మండల కేంద్రంలో మండల కార్యదర్శి ధర్మరాజుల శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో టీడీపీ పుట్టిందన్నారు. సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్ అని, తెలుగు చరిత్ర చదవాలంటే టీడీపీ ఆవిర్భావానికి ముందు ఆవిర్భావం తర్వాత అని చదవాల్సిందేనన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు వంటి సంస్కరణలు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అని,ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు . ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న ఫుడ్ సెక్యూరిటీ విధానాన్ని రూ. 2కే కిలో బియ్యం పథకంతో ఎన్టీఆర్ ఎప్పుడో అమల్లో పెట్టారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు ఆలోచనలకు అనుగుణంగా పార్టీ బలోపేతం కానుందని, పార్టీ స్థాపించిన మూహుర్త బలం గొప్పదని అన్నారు. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా తట్టుకుని నిలబడుతుందన్నారు. ఎంత మంది పార్టీని ఇబ్బందుల్లో పెట్టాలని ప్రయత్నించినా రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, టిడిపి కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విద్యుత్ చట్టసవరణ ఆపాలి

రైతు, కార్మికవ్యతిరేక వ్యవసాయచట్టాలను, లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

లేకుంటే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతాము

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య




**వికారాబాద్, మార్చి 29 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం లో కేంద్ర ప్రభుత్వ విధానాలకు రెండో రోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు, వ్యవసాయకార్మికసంఘం ఆధ్వర్యంలో మంగళవారం పరిగి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి పరిగి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ దగ్గర రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, సిఐటియు నాయకులు మంజుల, కిష్టయ్య మాట్లాడతూ... కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నది.రైతు, కార్మికవ్యతిరేక వ్యవసాయచట్టాలను,లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి. ప్రజావ్యతిరేక విద్యుత్ చట్టసవరణ ఆపాలి.ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాల అమ్మకం ఆపాలి. సహజవనరుల లూటీ నిలుపు చేయాలి.డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలను అదుపులో వుంచి ప్రజానీకాన్ని ఆదుకోవాలన్నారు.ఉపాధి కోల్పోయిన వారికి జీవనోపాధి పెంచేందుకు చర్యలు తీసుకోని.ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీలు భర్తీ చేయాలి అన్నారు.ఉపాధి హామీకి బడ్జెట్‌ను పెంచి, 200 రోజుల పని, రోజుకు రూ.600/-ల వేతనం ఇవ్వాలి.ఇన్‌కంటాక్స్ పరిధిలో లేని ప్రతి కుటుంబానికి రూ.7500/-లు నగదు ఇవ్వాలి.10కేజీల బియ్యం, ఆహార పదార్థాలు రాబోయే 6 నెలలకు ఉచితంగా ఇవ్వాలి.ఆరోగ్య రంగానికి నిధులు పెంచి ప్రభుత్వ హాస్పిటల్స్‌ను మెరుగుపర్చాలి.అంగన్వాడీ, మునిసిపల్, ఆశ, మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం నెలకు ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంఘం,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నర్సమ్మ ,అనసూయ, సుజాత,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, బసిరెడ్డి, మున్సిపల్ మున్సిపల్ కార్మిక నాయకులు కిష్టయ్య,నర్సిములు, కృష్ణ, శీను, కిష్టయ్య, వెంకటేష్ ఇతర కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

## పంటల నమోదు ప్రక్రియను పరిశీలించిన ఏడిఏ తాతారావు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29 (అక్షర వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం పంటల నమోదుతో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్థానిక వ్యవసాయ అధికారుల ద్వారా పంటల నమోదును అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం వర్షాకాలం యాసంగి పంటల కాలం లో జరుగుతున్నది. కానీ గత పంట కాలం లో పంటల నమోదులో 30-40 శాతం వరకు వ్యత్యాసాన్ని వ్యవసాయ శాఖ కమినర్ గుర్తించడం జరిగింది. దీనికి అనుగుణంగా వ్యత్యాసాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో వ్యవసాయ శాఖలో ఉన్న జిల్లా అధికారి నుండి మండల వ్యవసాయ అధికారి వరకు, ల్యాబ్స్‌లో ఉన్న స్టాఫ్ టెక్నికల్ ఏవో, ఏడిఏ , సీడ్ ఫార్మ్స్‌లో ఉన్నటువంటి ఏవో, అందరినీ ఈ పంట నమోదు కార్యక్రమంలో ప్రతి జిల్లా వ్యవసాయ భాగస్వామ్యులు నిర్వహిస్తున్నారు. అధికారికి వారానికి 20 సర్వే నంబర్ల ప్రకారం ఏడిఏ లకు మండల వ్యవసాయ అధికారులకు వారానికి 40 సర్వే నంబర్ల చొప్పున ఇచ్చి పంటల పరిస్థితి నీ అనగా పంట వేశారా అని పంట నమోదు కి సంబందించిన క్రాప్ మెరుగుదల యాప్ ద్వార పంట నమోదు చేయించడం జరుగుతుంది. 29-03-2022 న మణుగూరు డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ తాతారావు పినపాక మండలంలో గల ఈ బయ్యారం గ్రామానికి కేటాయించిన 20 సర్వే నంబర్లను ప్రతి పంట పొలానికి వెళ్లి సెల్ఫీ తీసుకుని పంట నమోదు చేశారు. ఇది నేరుగా ఆన్లైన్ క్రాప్ బుకింగ్ పోర్టల్ కి వెళ్తుంది. ఈ మన వ్యవసాయ శాఖ కమినర్ ప్రతిరోజు పర్యవేక్షిస్తారు. దీని వలన ఉపయోగాలు - వివిధ పంటలకు సంబంధించిన మందులను కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రాలు రైతులకు పంపిణీ చేయవలసి ఉంటుంది దీనికొరకు కావాల్సిన కచ్చితమైన నివేదిక ఉండటం ఎంతో అవసరం పంటల తెలుసుకోవడం కోసమే వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండలు కూడా లెక్కచేయకుండా ఎంతో పట్టుదలతో దృఢ సంకల్పంతో ఈ నిరంతర పంట నమోదును కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డివిజన్ ఏ డి ఏ తాతారావు, పినపాక మండల వ్యవసాయ అధికారి, ఈ వెంకటేశ్వర్లు, విస్తరణ అధికారులు, కొమరం లక్ష్మణ్ రావు, కె రమేష్ రైతులు గిద కొండయ్య, కంది అచ్చి రెడ్డి, గోపాల కృష్ణ రెడ్డి , ఆకుల రాంబాబు, గీద సూర్యనారాయణ, గట్ల సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు



**సంగారెడ్డి, అందోల్ మార్చి 29(అక్షర వెలుగు):** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం చౌటకూర్ మండలంలోని బొమ్మ రెడ్డిగూడెం తాండ లో ఎక్సైజ్ పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గుడుంబా సారాయి అలాగే గంజాయి సాగు చేస్తున్నట్టు ఇన్ఫర్మేషన్ వచ్చింది అని అందుకే తనిఖీ నిర్వహించామని తెలిపారు. అలాగే గంజాయి పంట సాగు చేస్తే చట్టపరమైన కఠిన శిక్షలు ఉంటాయని దీనిని ఎవరు కూడా ప్రోత్సహించకూడదు అని హెచ్చరించారు. పుల్కల్ మండల్ అలాగే చౌటకుర్ మండలంలోని పరిధి లోని వివిధ గ్రామాలు తండాలు అన్నీ తనిఖీ చేయబడతాయి అని తెలిపారు ఈ తనిఖీలలో జోగిపేట ఎక్సైజ్ సీఐ సుబ్రహ్మణ్యం అలాగే కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## రెండో రోజు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపిన కార్మికులు

పోరాటాల ద్వారానే కార్మిక చట్టాలను రక్షించుకోవాలి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిక్కుల వెంకటేష్




**ములుగు, మార్చి 29 ఇది (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం ములుగు జిల్లా లోని ఏరియా వైద్యశాల లో సెక్యూరిటీ పేషెంట్ కేర్ శానిటేషన్ సిబ్బంది ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాల్గొన్న ఏఐటియుసి ములుగు జిల్లా సహాయ కార్యదర్శి చిక్కుల వెంకటేష్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను ఈరోజు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాసే పనిలో పడింది అన్నారు అందుకే పోరాడి సాధించుకున్న చట్టాలను రక్షించుకోవడం కోసం కార్మికులు పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు కేంద్రం సుప్రీంకోర్టు తీర్పును సైతం లెక్కచేయకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు అన్నారు ఒకే పనికి రకరకాల వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారు అన్నారు వైద్యశాలలో పని చేస్తున్నాం కాంట్రాక్టు సిబ్బంది అయినా సెక్యూరిటీ పేషెంట్ కేర్ శానిటేషన్ సిబ్బందికి కేవలం 6500 రూపాయల వేతనం ఇస్తూ 10 గంటలకు మించి పని చేపిస్తూ శ్రమదోపిడి చేస్తున్నారన్నారు పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వీరికి వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు, ఈ మధ్యలో తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో లో అజిత రమేష్ శ్రీనివాస్ రాజు మహాలక్ష్మి సునీత రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## పౌరసరఫరాల విభాగాన్ని రక్షించుకోవాలి




**ములుగు, మార్చి 29 ఇది (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలో దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా ములుగు లోని సివిల్ సప్లై పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ములుగు ఏటూరునాగారం ఎమ్మెల్యే పాయింట్ హమాలీలు ధర్నా నిర్వహించి గోదాం ఇన్చార్జి కి వినతి పత్రం అందించడం జరిగినది ఈ సందర్భంగా పాల్గొన్న ఏఐటీయూసీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు బండి నరసయ్య గారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రారంభించిన పౌరసరఫరాల శాఖ ద్వారా 12 వస్తువులు అందించి పేద ప్రజలను కొంత రక్షించేవారు అన్నారు అలాంటిది 12 వస్తువులు పూర్తిగా రద్దు చేసి కేవలం బియ్యం మాత్రమే అందిస్తూ ఉన్నారు అన్నారు నగదు పంపిణీ విధానం పేరుతోని ఉన్న పౌరసరఫరాల విభాగం కూడా తీసివేయడానికి సిద్ధమవుతున్న కేంద్ర ప్రభుత్వంపై దానితో పాటుగా అనేక చట్టాలను రక్షించుకోవడం కోసం ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం ఇంకా అనేక పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఉంది అన్నారు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ములుగు ఏటూరునాగారం వాజేడు ఎమ్మెల్యేస్ పాయింట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమురయ్య రాంబాబు మరియు బిక్షపతి పైడి రమేష్ రాజు రఘుపతి బాబు తదితర కార్మికులు పాల్గొన్నారు

## శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో జాతి నిర్మాణం - వ్యక్తిత్వ వికాసం పరీక్షల కు సన్నద్ధం కావడం ఎలా అనే అంశాలపై ఒకరోజు విద్యా సదస్సు నిర్వహించారు



**సంగారెడ్డి, అందోల్ మార్చి 29 (అక్షర వెలుగు):** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో జాతి నిర్మాణం - వ్యక్తిత్వ వికాసం పరీక్షల కు సన్నద్ధం కావడం ఎలా అనే అంశాలపై ఒకరోజు విద్యా సదస్సు నిర్వహించారు. ప్రముఖ మోటివేశనల్ స్పీకర్ మల్లేష్ అన్నమైన ముఖ్య వక్తగా పాల్గొన్నారు. విన్నర్ అంటే వేరే వాళ్ళపై గెలచేవాడని చాంపియన్ అంటే తనను తాను గెలచేవాడని జోగిపేట్ విద్యార్థిని,విద్యార్థులు తమ బలహీనతలపై తాము గెలిచి ఛాంపియన్స్ కావాలని ఆకాంక్షించారు. 10.40 నిమిషాల నుండి 2.40 వరకూ దాదాపు ఐదు గంటలు మాట్లాడిన మల్లేశం సార్ గారి స్ఫూర్తి నిండిన మాటలు చక్కటి చతురోక్తులతో ఆద్యంతం చాలా ఆసక్తిగా సాగింది.భారత దేశ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ గారి జీవితాన్ని వీడియో ద్వారా ప్రదర్శించారు. మల్లేశం గారు స్వయంగా డాక్టర్ అబ్దుల్ కలామ్ గారితో వేదిక పంచుకున్న గొప్ప స్పీకర్ కావడం గమనార్హం చదువుకోవాల్సిన వయసులో వ్యసనాలబారినపడకూడదని కొద్దిగా కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని వివిధ రకాల ఉదాహరణలతో సక్సెస్ స్టోరీలతో ,వీడియోలతో విద్యార్థుల్లో కొత్త శక్తిని స్ఫూర్తి ని నింపారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జోగిపేట్ కన్వీనర్ ,జిల్లా అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, స్పీకర్ శ్రీ మల్లేశం,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కొమ్ము రజిత,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అడివి రాజు బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వెంకటేశం,జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత



**రంగారెడ్డి, మార్చి 29 (అక్షర వెలుగు):** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. రూ.12లక్షల విలువైన 231 గ్రాముల బంగారం పట్టుబడింది. దుబాయ్ నుంచి బంగారం అక్రమంగా తరలిస్తున్న ప్రయాణికుడిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసిన అధికారులు ప్రయాణికుడిని ప్రశ్నిస్తున్నారు.

## ఎన్నికలుంటేనే సమస్యలు గుర్తుకు వస్తాయి

సిఎం కెసిఆర్‌పై మండిపడ్డ ఈటెల



**సిద్దిపేట, మార్చి 29 (అక్షర వెలుగు):** ఎన్నికలప్పుడే సీఎం కెసిఆర్‌కు ప్రజాసమస్యలు గుర్తుకొస్తాయని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించారు. కేసీఆర్ మాటలకు, చేతలకు పొంతన ఉండదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ ఇచ్చే దమ్ము కేసీఆర్‌కు లేదన్నారు. దళితబంధు ఏమైందో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మోసపూరిత మాటలు ఇక చెల్లవన్నారు. ముఖ్యమంత్రికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని ఈటల రాజేందర్ అన్నారు

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com